# రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక




క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 148 | శనివారం 21 | 21-02-2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 148 | Saturday | 21-02-2026 | Price: ₹3/- | Pages: 8




# ట్రంప్ టారీఫ్‌లు చెల్లవు

## అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### సుంకాలు విధించే హక్కు అధ్యక్షుడికి లేదు
### ఇప్పటివరకు విధించినవి తిరిగి చెల్లించండి
### ట్రంప్ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ



**న్యూయార్క్, ఫిబ్రవరి20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వాణిజ్య విధానాలకు ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం బ్రేక్ వేసింది. ఇతర దేశాల వస్తువులపై ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న దిగుమతి సుంకాలు సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ చర్యలు రాజ్యాంగబద్ధంగా అధ్యక్షుడికి ఉన్న పరిధిని మించి ఉన్నాయని, అధికారాల దుర్వినియోగమేనని కోర్టు అభిప్రాయ పడింది. ఈ తీర్పు అంతర్జాతీయ వాణిజ్య రంగంలో పెద్ద చర్చకు దారితీసింది. సాధారణంగా దేశ భద్రత లేదా అత్యవసర పరిస్థితుల్లో వాణిజ్యపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం అధ్యక్షుడికి ఉంటుంది. అయితే ట్రంప్ ఈ అత్యవసర

మిగతా 2లో



- సాంకేతిక విప్లవంలో ఇదో అంకం
- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్`2026లో సీఎం రేవంత్ రెడ్డి

# హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20:** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు

మిగతా 2లో



# బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

### మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

**లండన్, ఫిబ్రవరి20:** ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్` విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు

మిగతా 2లో

# బెంగాల్ సర్ ప్రక్రియపై న్యాయాధికారుల పర్యవేక్షణ

### వివాదాల పరిష్కారంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకం
### సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20:** ఓటర్ రోల్ క్లీన్`అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎసఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారం సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొన సాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎసఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎసఐఆర్ పక్రియ

మిగతా 2లో



# దేవాదుల మోటర్లు ఎందుకు ఆగాయి?

### పంటలు ఎండుతున్నా ఎందుకు పట్టించుకోవడంలేదు?
### రైతుభరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు
### దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీష్ రావు

**వరంగల్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):** అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల

మిగతా 2లో



# కర్రెగుట్టలో పేలిన ఐఈడీ బాంబు

### జవాన్‌కు తీవ్ర గాయాలు..హైదరాబాద్‌కు తరలింపు

**ములుగు, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):** జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పాముసూరు సవిOపంలోని

మిగతా 2లో

# టెక్నాలజీ రంగంలో మరింత ముందుకు

### భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు
### కంప్యూటింగ్ పరికరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
### స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
### ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్`2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
### పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20:** అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు స<ప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు

మిగతా 2లో




# ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

### జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):** ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎసఐఆa`కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్,

మిగతా 2లో

# డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ రోల్ మోడల్

### తెలంగాణ రైజింగ'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా టెక్నాలజీ




### కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన
### ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20:** ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం 21 ఫిబ్రవరి 2026 quicktodaynews.com


# మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

యలందర్ రెడ్డి కృష్ణవేణి పెళ్లిరోజు సందర్భంగా సందర్భంగా





**జనగామ, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలో యలందర్ రెడ్డి కృష్ణవేణి పెళ్లిరోజు సందర్భంగా మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ షామీర్పేట్ అతిధి ఆశ్రమం నివసిస్తున్న పిల్లలకు అన్నదానం చేసి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగ కౌశిక్ వెంపటి అజయ్ పరుశరాములు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# నార్కట్ పల్లిలోకబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 20( క్విక్ టుడే న్యూస్ ):**

నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో కుంచలాయగుట్ట పై అక్రమార్కులకన్ను పడింది. ఈ మధ్య చర్చికి సంబంధించిన పాస్టర్ మృతి చెందితే వారి ఇంట్లో పూల్చడానికి ఏర్పాట్లు చేస్తుండగా స్థానికులు అడ్డుకోవడంతో ఉంచలాయగుట్ట వద్ద ఖననం చేయడానికి స్థలాన్ని కేటాయించారు. దీనిని ఆసరాగా చేసుకుని ఆ గుట్టపై కొంతమంది ఆక్రమించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎం డి యునస్ ఎంపిక



**జనగామ, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే న్యూస్):**

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు నిజామాబాదు పట్టణంలో ఈ నెల 18 న ప్రారంభమై 20న ఈ రోజు తో ముగిసాయి ఈ మహాసభ ముగింపు రోజు రాష్ట్ర నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కన్వీనర్ యునస్ ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యునస్ మాట్లాడుతూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకోవడం చాలా గర్వాంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. తన పై నమ్మకం తో రాష్ట్ర కౌన్సిల్ లోకి తీసుకున్న ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్,లకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లను సన్మానించిన ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య

**నల్గొండ, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే న్యూస్)**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి ని కార్పొరేటర్ బొజ్జ శంకర్ ని ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు





# రజతోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎంపీ చామల

**మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి:ఫిబ్రవరి 20, (విశాల తెలంగాణ)**

తెలంగాణ రాష్ట్ర మరుగుజ్జుల సంక్షేమ సంఘం 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 26న రవీంద్రభారతిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అందజేశారు. హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో కలిసిన సంఘం ప్రతినిధులు, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.మరుగుజ్జుల సంక్షేమం పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన ఎంపీ, రజతోత్సవ వేడుకల నిర్వహణ కోసం, సంఘం కార్యకలాపాలకు మద్దతుగా రూ.50 వేల ఆర్థిక సహాయంను తక్షణమే అందజేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా ఉండటం తన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మరుగుజ్జుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. సంఘం ప్రతినిధులు ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరుగుజ్జుల సంక్షేమ సంఘం రాష్ట్ర,అధ్యక్షుడు మల్లేష్ జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# జనగామ ఏరియా ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

**జనగామ, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే న్యూస్):**

మల్యాల ఆయుష్ జయకర్ తల్లిదండ్రులు మల్యాల దయాసాగర్ శిరీష మానవతా దృక్పథంతో జన గామ ఏరియా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భ ంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు మహా అన్న ప్రసాద వితరణ నిరుపేదలకు అందించినందుకు మల్యాల దయాసాగర్ శిరీష కుటుంబ సభ్యులకి అమ్మ పౌండేషన్ టీం తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ , బింగి నరసింహులు, మద్దెల కార్తీక్ లక్కన్ సింగ్ ఎండి అఫ్రోజ్, కొయ్యాడ కవిత,కొయ్యడ విశ్వ,, తదితరులు పాల్గొన్నారు





# మున్సిపల్ అభివృద్ధి తమ లక్ష్యం

**గత పాలనలో ఆత్మకూరు అంతా ఎక్కడ వేసిన గొంగడిలాగే ఉండిపోయింది**

**నీతివంతమైన పాలననే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**గత పాలకులు పందికొక్కుల తిని ఆత్మకూరు ను దోచుకు తిన్నారు**

**మీరు చేసిన అవినీతిని అంతా బయటికి తీస్తాం**

**పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు బాధ్యతలు స్వీకరించారు**




**మక్తల్ ప్రతినిధి ఫిబ్రవరి 20**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ గోపాల నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాల నాగమణి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తానని మున్సిపల్ అభివృద్ధి ఆధ్వర్యంలో పనిచేస్తానని నా గెలుపు కోసం కృషి చేసిన నా కార్యకర్తలకు ఎల్లవేళ అండగా ఉంటానని మున్సిపల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తారని అన్నారు. అనంతరం వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ పదవిని కర్తవ్యం గా భావిస్తూ ఎల్లవేళ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని అన్నారు. గతంలో ఆత్మకూరు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడిలాగే ఉండిపోయింది గత పాలకులు చేసిన అవినీతిని తొందర్లోనే బయటకి తీస్తామని ఆయన అన్నారు మీరు చేసిన అవినీతిని ఎవరిని కూడా వదలకుండా ప్రజలకు చూపిస్తామని ఆయన అన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గాని పలువురు నాయకులు కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి రహమతుల్లా, రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నర్వ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, యూత్ నాయకులు తులసిరాజ్ యాదవ్, వార్డ్ కౌన్సిలర్లు తిరుపతయ్య, దండు శ్రీనివాసులు, సద్దల తులసి వెంకట రాములు, జుబేదా బేగం, నాయకులు బాలకృష్ణారెడ్డి, ఎస్టిడి శ్రీనివాసులు, మహేష్, దామోదర్, బంగారు భాస్కర్, గాలి పంపు శ్రీనివాసులు,ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజేషన్ బోరింగ్ శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన

## మధిర, ఏర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు

**మధిర, ఫిబ్రవరి 20**

మధిర మండలం వంగవీడు గ్రామం వద్ద వైరా నదిపై నిర్మించ తలపెట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను మధిర, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ పథకం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెండు మండలాల్లో సాగర్ జలాలు అందక ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని 630 కోట్ల రూపాయలతో గత సంవత్సరం ఆగస్టులో శంకుస్థాపన, భూమి పూజ చేసి ఉన్నారు. అట్టి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి ఇప్పటికే ప్రాజెక్టుకు కావలసినటువంటి భూ సేకరణ కార్యక్రమం పూర్తయి నది వద్ద పంప్ హౌస్ వర్కు వేగంగా నడుస్తున్నాయి అట్టి పనులను మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ అవులూరు సత్యనారాయణ రెడ్డి, వంగవీడు గ్రామ సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు మధిర మున్సిపల్ కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, బొగ్గుల శ్రీనివాస్, గుడేటి బాబురావు, బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ సంపసాల రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ బొగ్గుల జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ గొల్లమందల శ్రీనివాసరావు, అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, దర్శి కిరణ్, పతేపురపు సంగయ్య, కోట డేవిడ్, మైలవరపు చక్రి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

EDITORIAL

ఎడిటోరియల్

QUICK TODAY

quicktodaynews.com

శనివారం 21 ఫిబ్రవరి 2026



# సంపాదకీయం

## ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు!

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆరఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆరఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆరఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆరఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

# రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు

### బాగ్ లింగంపల్లి గోదాములో ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**

పేద ప్రజలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఎక్స్-ఆఫిషియో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సివిల్ సపె?లస్ గోదామును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటలపాటు గోదాములో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాదృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం, తేమ శాతం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గోదాముకు వచ్చిన బియ్యాన్ని స్వీకరించే దశలోనే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిల్వలను





తిరస్కరించాలని గోదాం ఇన్‌చార్జీలకు సూచించారు. ఈ విషయంలో ఏం మాత్రం రాచి పడిన కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ప్రజలకు చేరే ప్రతి బియ్యం గింజ నాణ్యమైనదిగా ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత కోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్?అవుట్‌వర్డ్ వివరాలు, రవాణా రికార్డులను కమిషనర్ పరిశీలించారు. రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిళిదాములో పని చేస్తున్న హమాలీలతో మాట్లాడిన కమిషనర్ గారు వారి పనివాతావరణం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ‘ప్రజల విశ్వాసమే మా బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతే ప్రమాణం కావాలి. రేషన్ బియ్యం విషయంలో చిన్న తప్పిదం కూడా సహించమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో హైదరాబాద్ జిల్లా మేనేజర్ కె. సాయి అరుణ్, అదనపు జిల్లా మేనేజర్ దీప్తి, గోదాం ఇన్‌చార్జీలు గోపాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

### డీపీఆర్‌వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్

**హైదరాబాద్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**

జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ పక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ విడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల పక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో విడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ పక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ విడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని



డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కవిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై విడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.

# ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన

### చొక్కాలు విప్పి వీరంగం సృష్టించిన కాంగ్రెస్ కార్యకర్తలు

### దేశప్రతిష్టను దిగజార్చే చర్య అన్న బీజేపీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20:**

ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో శుక్రవారంనాడు అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి వీరంగం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐ సమ్మిట్ జరుగుతున్న ఒక హాలులో ఈ ఘటన చోటుచేసుకుందని, కొందరు గుంపుగా వేదిక వద్దకు చేరి చొక్కాలు విప్పి గాలిలో ఊపుతూ నినాదాలు చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పలువురిని నిర్బంధంలోకి తీసుకున్నామని, భారత్ మండపంలోకి ఈ గ్రూప్ ఎలా ప్రవేశించిందనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాస్‌తో లోపలకు ప్రవేశించారా, క్యూఆర్ కోడ్‌తో లోపలకు వచ్చారా అనేది ఆరా తీస్తున్నారు. ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనకు సంబంధించిన వీడియోలు




సోషల్ విడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనను బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ ఖండించారు. కాంగ్రెస్ చర్య దేశానికి సిగ్గుచేటని, చేసిన పనికి కాంగ్రెస్ సిగ్గుపడాలని అన్నారు. 'ఇది నేషనల్ షేమ్. టెక్నాలజీలో నాయకత్వం, ఇన్నొవేషన్‌కు పెద్దపీట వేస్తూ ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు భారత్ అతిథ్యం ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది' అని అమిత్ మాలవీయ తప్పుపట్టారు. గ్లోబల్ టెక్నాలజీ పవర్‌హౌస్‌గా నిలిచేందుకు భారత్ కృషి చేస్తుంటే ఇలాంటి దుశ్చర్యలు దేశప్రయోజనాలకు భంగకరమని అన్నారు. రాజకీయంగా విభేదించడం ప్రజాస్వామిక హక్కు అని, అయితే అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దెబ్బతీయడం తగదని అన్నారు.

## రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు

### ఎక్స్ వేదికగా హరీష్ రావు పోస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**

రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్టాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

## డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**సంగారెడ్డి, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**

సంగారెడ్డి జిల్లా అవిన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అవిన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడి చేశారు. నిందితుల వద్ద అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి డ్రగ్స్ పెడలర్స్ తో పాటు డ్రగ్స్‌ను అవిన్ పూర్ పోలీసులకు అప్పగించారు. రాజస్థాన్‌కు చెందిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఎవరైనా డ్రగ్స్ కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

**హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు**



**హైదరాబాద్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆరఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులును నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది ఆకలితో ఉన్నవారికి అన్నం పెడదాం

**ఆకలి చావు లేని సమాజాన్ని నిర్మిద్దాం**



**జనగామ, ఫిబ్రవరి 20 (క్విక్ టుడే న్యూస్):**
ఈరోజు జరిగిన సంఘటన ఎంతో కదిలించింది ఎందుకంటే ప్రభుత్వ హాస్పటల్లో వైద్యం కోసం చూపించుకోవడానికి వచ్చిన ఒక వ్యక్తి అతడికి పక్షవాతం వచ్చింది ఒక చెయ్యి పనిచేయట్లేదు లెఫ్ట్ హ్యాండ్ తోనే అన్నం తింటున్నాడు అది చూస్తూ బాధనిపించి వాటర్ అన్నం తినడానికి కొంచెం సహకారం అందించడం జరిగింది అమ్మ ఫౌండేషన్ టీం
పేదలకు సేవ చేయడం అంటే నిజంగా మహా భాగ్యం. ఈ సేవ చేసే అవకాశం అందరికీ లభించదు. ఆ దేవదేవుడు తన అనుగ్రహంతో కొందరికే ఈ పవిత్ర బాధ్యతను అప్పగిస్తాడు. పేదలు వృద్ధుల నిరాశ్రయులు అనాధల ఆకలి తీర్చడం వారి ముఖాల్లో చిరునవ్వు చూడటం, వారి ఆశీస్సులు పొందటం కన్నా ఈ జన్మకు ఇంకేమి కావాలి?ఈ సేవ చేసే అవకాశాన్ని ప్రసాదించినందుకు నా జన్మ ధన్యమైంది అని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. మా ప్రతి సేవ, మా ప్రతి ప్రయత్నం మాకు సహకరిస్తున్న దాతలకి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సేవా ప్రయాణం కొనసాగుతోంది. మాకు సాధ్యమైనంతవరకు సేవ ప్రయత్నం చేస్తానే ఉంటాం సేవ చేసే అవకాశం వస్తే ఎట్టి పరిస్థితిలో వదులుకోకూడదు

జనగామ అమ్మ క్యాంటీన్

## రైతులకు బాయర్ కంపెనీవారి వ్యవసాయ పంటలపై అవగాహనా కార్యక్రమం

వేములపల్లి, పిబ్రవరి 20(క్విక్ టుడే )
వేములపల్లి మండల పరిధిలోని రావువారి గూడెం గ్రామంలో ఎంవైఆర్ పంక్షన్ హాల్ నందు శెట్టిపాలెం, రావువారి గూడెం గ్రామాల రైతులకు శుక్రవారం బాయర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో స్థానిక రైతులకు వ్యవసాయ పంటలపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కంపెనీకి సంబందించిన అధికారులు మాట్లాడుతూ రైతులు నాట్లు వేసిన నాలుగైదు రోజుల నుండే పంట పొలాలకు తెగుళ్ళు వస్తాయని వరి ఆకులపై మొలిపురుగు, పంట వేరు భాగంలో తుంగ జాతి, గడ్డి జాతి లాంటివి కలుపు ఏపుగా పెరిగి వరి ఎదుగు దలను నాశనం చేసి పంట దిగుబడిని తగ్గిస్తాయనిఅన్నారు.రైతులు బాయర్ కాపెనికి సంబందించిన పురుగు మందులు కౌన్సిల్, బికోట (గుళికలు)వయగో, నేటివో, అంట్రోకార్ వంటి మందులు వాడితే పంటలోని కలుపును ఎదగకుండా చేసి పురుగులను నాశనం చేసి పంట దిగుబడిని పెంచుతానికి ఈ మందులు ఉపయోగ పడతాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో బాయర్ కంపినికి సంబందించిన సిబ్బంది సీ.ఏ.ఏమ్ నారాయణ రెడ్డి, సీసీఎం శ్రావ్య రెడ్డి , సూపర్ వైజర్ పరంగి రాములు మరియు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.





# సిట్ నివేదికపై అధ్యయనానికి ఏకసభ్య కమిషన్

**తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ఏపి ప్రభుత్వం కీలక నిర్ణయం**

**అమరావతి, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**
తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై ఇప్పటికే సిట్ దర్యాప్తు పూర్తయ్యి నివేదిక సమర్పించిన నేపథ్యంలో.. ఆ నివేదికను సమగ్రంగా అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ అధ్యక్షతన ఈ ఏకసభ్య కమిటీని ఏపీ సర్కార్ నియమించింది. ఈ కమిటీ ప్రధాన బాధ్యత.. సిట్ నివేదికలో పేర్కొన్న అంశాలను పూర్తిగా పరిశీలించడం, దర్యాప్తులో బయటపడ్డ విషయాలను విశ్లేషించడం, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇవ్వడం. ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం, ఈ ఏకసభ్య కమిటీ 45 రోజుల్లోగా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. సిట్ నివేదికలో ఉన్న అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, అవసరమైతే అదనపు వివరాలను సేకరించి.. బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేయనుంది. తిరుమలలో శ్రీవారి లడ్డూ కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా భావిస్తారు. అలాంటి పవిత్ర ప్రసాదం విషయంలో కల్తీ ఆరోపణలు రావడం భక్తుల్లో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేసింది. సిట్ ఇప్పటికే లడ్డూ తయారీ



ప్రక్రియ, ముడి సరుకుల సరఫరా, నాణ్యత నియంత్రణ వ్యవస్థ, సంబంధిత అధికారుల పాత్ర వంటి అంశాలపై విస్తృ?తత విచారణ జరిపింది. ఆ నివేదిక ఆధారంగా ఇప్పుడు ఏకసభ్య కమిటీ మరింత సమగ్రంగా విశ్లేషణ చేయనుంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుర్మార్గాలు

**నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని దుష్ప్రచారం**

**మండలిలో చర్చకు ఎందుకు వెనక్కి పోయారు**

**చంద్రబాబు లాగా షాస్ వేసుకుని ఫొటోలు పట్టుకోలే**

**కూటమి నేతల తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స**

**అమరావతి, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**
చంద్రబాబు దేవదేవుడి ప్రసాదంపై నిందారోపణలు చేశారని.. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారానికి దిగారని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన శాసన మండలి విడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. తన స్వలాభం కోసం తమ సంస్థలకు నెయ్యి టెండర్లు ఇప్పించుకోవడం కోసం అసత్యాలు చెప్పారన్నారు. సీబీఐ ఇచ్చిన రిపోర్టులో చాలా విషయాలు బయటికి వచ్చాయని.. హెరిటేజ్‌తో ఒప్పందం చేసుకున్న ఇందాపూర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేసింది. 2015-19 మధ్య కల్తీ నెయ్యిని సరఫరా చేసినందుకు ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్ నుంచి తప్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు ట్యాంకర్లను వెనక్కి పంపారు. అవే ట్యాంకర్లను దాచి మళ్లీ వినియోగించారు. గోవిందా కూటమి నేతలకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని కోరాం. సభలో చర్చించమని కోరామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సభలో టీడీపీ మంత్రులు అవాకులు, చవాకులు మాట్లాడారు. టీడీపీ నేతలకు కావాల్సింది స్వామివారి ఔన్నత్యం పెంచడం కాదు. కూటమి నేతలకు కావాల్సింది రాజకీయం. వికు చిత్తశుద్ధి ఉంటే



ఇప్పటికైనా చర్చకు రండి. చెప్పులు, బూట్లు వేసుకుని మేం దేవుడి ఫోటోలను పట్టుకుని ఉన్నట్లు నిరూపించండి. కెమెరాలు ఉన్నాయిగా వికు వీలైతే ఆధారాలు చూపించండి. టీడీపీ నేతల వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. సభలో మేం ప్రదర్శించిన పేపర్లను నేనే స్వయంగా కలెక్ట్ చేసి టేబుల్ విద పెట్టా. చంద్రబాబు లాగా మేం వేంకటేశ్వరస్వామి ఫోటోలను బూట్లు వేసుకుని పట్టుకోలేదు. వాళ్లలాగా మాది నీచబుద్ధి కాదు. దేవుడిని అవమానించారని ఊగిపోయిన జనసేన, బీజేపీ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? చంద్రబాబు బూట్లు వేసుకుని దేవుడి ఫోటోను పట్టుకున్నది వికు కనిపించడం లేదా?. మేం దేవుడి ఫోటోలను సభలో చెప్పులతో పట్టుకున్నట్లు నిరూపించండి. దేవుడి ఫోటోలను చించి, విసిరేశారని మాట్లాడుతున్నారు. మేం ఫోటోలను చించినట్లు రుజువు చేయండి. దేవుడిని రాజకీయాల్లోకి లాగింది చంద్రబాబు, పవన్, కూటమి నేతలు. దేనికి సభలో మంత్రులు ఊగిపోతున్నారని మండిపడ్డారు.

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

**ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు**

**ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**
స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి




మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా



అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడవి డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

**పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి**

**అమరావతి, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**
అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం 21 ఫిబ్రవరి 2026 quicktodaynews.com


# జడ్చర్ల ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెస్తున్న మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు

**మిడ్జిల్ మండలంలో దళిత విద్యాధికారికి ఘోర అవమానం.**

**ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రభుత్వ ఉపాధ్యాయులను విచారణ చేపట్టే అధికారం ఉందా**

**నాన్న బూతులతో ఉన్నత విద్యాధికారిని తిడుతున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

**ప్రభుత్వ స్కూళ్లపై రాజకీయాలు ఏంటి అని గ్రామస్తులు పలు రకాలుగా ఆరోపిస్తున్నారు.**

**రెండు మూడు రోజులుగా ఇదేవిధంగా చర్చలు,ఎమ్మెల్యే విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!**




**జడ్చర్ల ప్రతినిధి ఫిబ్రవరి 20,**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన ఉదాంతంలో ఉపాధ్యాయులు ప్రైవేటు ప్రోగ్రాం లో పాల్గొన్న విషయంలో గ్రామానికి సంబంధించిన నాయకులు,గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయంలో ఉపాధ్యాయులు పాఠశాలలో సమయం కేటాయించకుండా సంబంధం లేని వ్యక్తుల ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడం వల్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సీనియర్ సిటిజన్స్ సభ్యులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం లేదని గేటుకు తాళం వేయడం జరిగింది. ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా గ్రామంలో జరుగుతున్న ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైనందువల్ల పాఠశాలకు లేటుగా రావడంతో గ్రామానికి చెందిన వార్డు సభ్యులు,నాయకులు గేటుకు తాళం వేసి ఉపాధ్యాయులను హెచ్చరించడం జరిగింది. దీనికి సంబంధించి వివరాల్లోకెళ్తే ఎంఈఓ కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి దానికి సంబంధించిన వివరాలను వెల్లడించినందువల్ల కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల భార్యల విషయం లో తప్పు పట్టినందుకు దానికి ఎలాగైనా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళను ఇబ్బంది పెట్టాలని గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పాఠశాల జీహెచ్ఎం,ఎంఈఓ ని నానా బూతులు తిడుతూ విచక్షణ కోల్పోయి కులం పేరుతో దూషించడం జరిగింది. దీనిపై వివరణ కోరుతూ పాఠశాల హెచ్ఎం ని అడగగా కులాన్ని అడ్డం పెట్టుకొని అగ్రకులాల వారు ఒక దళిత ఎంఈఓ ని నానా బూతులు తిట్టారని సంబంధిత ప్రజలు వాపోయారు. మిడ్జిల్ మండలంలో ఎప్పుడూ కూడా దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ ఎంఈఓ గా బాధ్యత చేపట్టలేదు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎంఈఓపై అసత్య ప్రచారాలు చేస్తూ తన వ్యక్తిగత ఇమేజ్ ని డామేజ్ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారని దళిత నాయకులు విమర్శిస్తున్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడానికి ఇష్టం లేనట్లుగా ఉందని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండలానికి సంబంధించిన ఉన్నతాధికారులు పర్యవేక్షించి కింది స్థాయి నుంచి వచ్చిన నాయకుల పట్ల విచక్షణ లేకుండా ప్రతి ఒక్కరిని వారితో పని చేయించుకొని కుల రాజకీయాలు చేయకుండా చూసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కొసమెరుపుమండలానికి చెందిన ఒక దళిత ఎంఈఓ పట్ల మిడ్జిల్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు దురుసుగా ప్రవర్తించడం మండలంలో అన్ని పార్టీల నాయకుల పట్ల విస్మయం కలిగించేలా ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రామ్ గౌడు అనే వ్యక్తి, అలాగే డిష్ బాల్ రెడ్డి అనే వ్యక్తి కూడా ఎంఈఓ తో అసభ్యకరంగా బూతులు తిడుతూ ఉన్నారు. ఉన్నతాధికారిని వేధించడం పట్ల,తిట్టడం పట్ల, జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే! ఎవరైనా ప్రభుత్వ ఉపాధ్యాయులు తప్పు చేసి ఉంటే ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చేయాలి గాని. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా బూతులతో కులం పేరుతో తిట్టడం పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులకు రక్షణ కరువైందని గ్రామస్తులు, ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు.

## పీజేటీఏయూలో 'అగ్రిబిజ్ కాంపిటీషన్'

**ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు**

**వ్యవసాయానికి సంబంధించి వివిధ అంశాలపై పోటీలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (క్విక్ టుడే న్యూస్),**

ఫిబ్రవరి 20 : ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న "అగ్రిబిజ్ కాంపిటిషన్--2026" కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. 'కల్టివేటింగ్ ఐడియాస్ హార్వెస్టింగ్ ఫ్యూచర్స్' అనే థీమ్ తో జరుగుతున్న ఈ పోటీలు యువతలో వ్యవసాయ రంగంపై సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో అగ్రిబిజినెస్ ఆవిష్కరణలు, అగ్రి-టెక్ ఉ ఏఐ పరిష్కారాలు, వాతావరణ మార్పులకు అనుగుణమైన స్థిరమైన వ్యవసాయం, అగ్రి-ఎంటర్ప్రెన్యూర్షిప్ వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నారు. అదనంగా వ్యవసాయంపై కవితా పోటీలు, కేస్ స్టడీ ప్రజెంటేషన్ పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. కవితా పోటీల్లో విద్యార్థులు రైతు జీవితం, సుస్థిర వ్యవసాయం వంటి అంశాలపై తమ భావాలను వ్యక్తపరుస్తుండగా, కేస్ స్టడీ పోటీల్లో వాస్తవ వ్యవసాయ సమస్యలకు వినూత్న పరిష్కారాలను సూచిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు డాక్టర్ ఎం. గోవర్ధన్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రోత్సాహకాలు అందజేయనున్నారు.

## ప్లే మెటీరియల్ అంగన్వాడి సెంటర్‌కు అందజేత




**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 20( క్విక్ టుడే న్యూస్ ):**

మండల పరిధిలోని - నాల్లవ అంగన్వాడి సెంటర్ కు ప్రథమ ఎన్జీవో నుండి ప్రీస్కూల్ పిల్లలకు కావలసిన ప్లే మెటీరియల్ ని అంగన్వాడీ సెంటర్ కు అందజేశారు . ఈ ప్రీస్కూల్ మెటీరియల్ వలన పిల్లలకి శారీరక,భాషా వికాసం, మేధో వికాసం, సాంఘిక వికాసాలు అభివృద్ధి అభివృద్ధి చెందుతాయి ఈ మెటీరియల్ ని మాకు అందించిన పిడ జిప్రథం ఎన్జీవోకు మా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిస్కూల్ అభివృద్ధి కి కృషి చేస్తున్న పిడ జిప్రథం ఎన్జీవో సంస్థ కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ సి డి పి ఓ ఆగ అస్ర అంజూమ్ మేడం , వార్డ్ మెంబర్స్ రాంబాబు, జాన్ బి , ప్రైమరీ స్కూల్ టీచర్ విజయ లక్ష్మి, సూపెర్వైసోర్ సరిత, పిడ జిప్రథం ఎన్జీవో నుండి అరుణ శ్రీ మేడం , అంగన్వాడీ టీచర్ లక్ష్మి, జీపీ పరిధిలో నీ అంగన్వాడీ టీచర్స్. ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





**బోడుప్పల్, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**

ఎంఎంసీ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్లో పరిధిలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి , మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్ , మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజలు, భక్తులు, తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

**అరుదైన కళాకారుడికి అభినందనలు తెలిపిన ఇన్‌స్పెక్టర్ మహేశ్**



**వనస్థలిపురం, ఫిబ్రవరి20 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య' అని వనస్థలిపురం పోలీస్ ఇన్స్పెక్టర్ టి. మహేశ్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం పీఎస్కు వచ్చి ఇన్స్పెక్టర్ మహేశ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ మొగులయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి , దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్స్పెక్టర్ టి. మహేశ్ ప్రశంసించారు.

## గ్రేన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల చేత 12వ వార్డు కౌన్సిలర్ దండు రాజేశ్వర్‌కు ఘన సత్కారం

**.వార్డు అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసించిన స్థానిక ప్రజలు**

**.మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**.ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం: కౌన్సిలర్ దండు రాజేశ్వర్**

**శంకర్ పల్లి ఫిబ్రవరి 20**



శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ దండు రాజేశ్వర్‌ను గ్రేన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మరియు వార్డు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రజాప్రతినిధిగా ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ కార్యాలయంలో శాలువాతో సన్మానించి తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం వార్డు ప్రజల మధ్య ఐక్యతను ప్రతిబింబించే విధంగా ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రేన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, వార్డు పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ దండు రాజేశ్వర్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా కాలనీ ప్రాంతాల్లో తలెత్తుతున్న మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పనిచేయడం అభినందనీయమని అన్నారు. అలాగే రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలలో మరింత దృష్టి సారించాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దాలని కోరారు. దీనికి స్పందించిన కౌన్సిలర్ దండు రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు మరియు సహకారంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, వార్డు అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కాలనీలో మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇకపై కూడా ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సేవలో ఎలాంటి లోటు ఉండకుండా నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, 12వ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, యువత మరియు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వార్డు అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పైనంపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహావిష్కరణ

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 20**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో శుక్రవారం చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు విఘ్నేశ్వర యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది గ్రామ ప్రజలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది ఈ వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రామ నూతన సర్పంచి దరావత్ సరోజిని శంకర్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజు దేశభక్తి ధైర్యసాహసాలు పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు సమాజంలో ఐక్యత స్వాభిమానాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు గ్రామ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజు స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు విగ్రహావిష్కరణ అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జై శివాజీ నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది ఈ కార్యక్రమంలో సర్పంచి దరావత్ సరోజిని శంకర్ ఉప సర్పంచి దరావత్ ఉమా భద్రి మాజీ మండల పరిషత్ సభ్యుడు దరావత్ శంకర్ మాజీ సర్పంచి దరావత్ శ్రీను వార్డు సభ్యులు యువజన కార్యకర్తలు గ్రామ పెద్దలు గుర్రాల మలుసురు గుర్రాల ఎల్లయ్య కొంచెం శివ బొమ్మిడిపల్లి మహేష్ కొండ మధు కొంచెం నారాయణ బొమ్మనపల్లి పుల్లయ్య బాబు ఎన్ బొమ్మనపల్లి మధు గోగుల ఉపేందర్ పోయిన రాము కంచం రాము వాంకుడోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం 21 ఫిబ్రవరి 2026 quicktodaynews.com



## అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తా కార్పొరేటర్ దావుద్



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ( ఫిబ్రవరి 20

అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తానని కొత్తగూడెం కార్పొరేషన్ 58వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ దావూద్ అన్నారు. శుక్రవారం అంగన్వాడీ సెంటర్ లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దావుద్ మాట్లాడుతు అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులకు అందించే ప్రాథమిక విద్య, పౌష్టికాహారం సకాలంలో అందించాలన్నారు. డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేసేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా కనీస వసతులైన విద్యా, వైద్యం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో అంగన్వాడీ సెంటర్ ల అభివృద్ధికి మంత్రుల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సూపర్వైజర్ బి.శారద, అంగన్వాడీ టీచర్లు శేషు కుమారి, బి.జ్యోతి, ఎండి షబానా బేగం, హెల్పర్లు ఎం.రాములమ్మ, ఏం. కౌసల్య, కే.సరిత పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం...

**మున్సిపల్ చైర్మన్ కాపు చంద్రకళ**

**చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే తీరుస్తాం**

**పెద్ద సమస్యలైతే కొంచెం ఆలస్యంఅయిన వాటిని తీర్చే విధంగా ముందుకు వెళ్తాం**

**అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తా దయచేసి అందరూ సహకరించగలరు**

**వైరాను అభివృద్ధి పథంలో నడిపించడమే... నా అంతిమ ధ్యేయం**

**గతంలో జరిగిన అవినీతి దృశ్య ఇప్పుడు ఎటువంటి అవినీతి లేకుండా అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తాం**



వైరా ఫిబ్రవరి 20

మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినటువంటి డాక్టర్ కాప చంద్రకళ మాట్లాడుతూ వైరా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని గతంలో జరిగిన అవినీతి పాలన దృశ్య ఇప్పుడు అటువంటి వాటికి తావు లేకుండా అవినీతి రహిత పాలన అందిస్తామని డ్రైనేజీ వ్యవస్థ కాని పారిశుధ్యం కానీ కార్మికుల సమస్యలు కానీ ఎటువంటి సమస్య ఉన్న వాటిని త్వరలోనే తీర్చుకొని ముందుకు వెళ్తామని వైరాకు గత కొన్ని సంవత్సరాలుగా సమస్యగా ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ సమస్యను కూడా అతి త్వరలోనే తీరుస్తామని తెలియజేశారు అందరూ సహకరించి వైరాభివృద్ధిలో ముందుండాలని మన వైరా మన అభివృద్ధి అని పేర్కొంటూ ప్రతి ఒక్క కౌన్సిలర్ సహాయ సహకారాలు అందించాలని మీ వార్డ్ లో ఎటువంటి సమస్యలున్న వాటిని ఏకాభిప్రాయంతో తీర్చుకుంటూ ముందుకు వెళ్దామని తెలియజేశారు నన్ను చైర్మన్గా ఎన్నుకున్నటువంటి రాష్ట్ర మంత్రులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు జిల్లా అధ్యక్షులు మరియు మాజీ అధ్యక్షులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఇచ్చిన యొక్క అవకాశాన్ని వినియోగించుకొని వైరాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతానని పేర్కొన్నారుద

## నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరైన మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20, (

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి పంజరం గ్రామ పంచాయతీలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు పుట్టి రాజేష్ –లావణ్య దంపతుల ఏకైక కుమార్తె "రక్షిత" నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరై చిన్నారికి అక్షతలు వేసి ఆశీర్వదించిన బూర్గంపాడు మండలం మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత , వారితో పాటు, మాజీ ఎంపీటీసీ తోటమల్ల సరిత, మాజీ వార్డు మెంబర్ కామిరెడ్డి పద్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు కైపు కగేందర్ రెడ్డి , ఉపసర్పంచ్ పొక్కుల రవి, మండల బి సి సేల్ అధ్యక్షులు చేతుల పెద్ద వీర్రాజు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మూల బాలి రెడ్డి, కోరుకుంట్ల చిన్నప్ప రెడ్డి, గంగుల చంద్ర శేఖర్ రెడ్డి , శనగ అప్పారావు, బొర్రా భద్రయ్య, బోరెం శ్రీను, ఏడుకొండలు, మరియు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో జోయాలుక్కాస్ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభం

వనస్థలిపురం, ఫిబ్రవరి20

ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ప్రపంచవ్యాప్తంగా తన విస్తరణ ప్రణాళికను వేగవంతం చేస్తోంది. భారతదేశంలోని తెలంగాణలో, హైదరాబాద్ శివారు ప్రాంతమైన వనస్థలిపురం కొత్త షోరూమ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. అత్యాధునికమైన ఈ దుకాణం జోయాలుక్కాస్ యొక్క ప్రత్యేకమైన సౌందర్యంతో, అత్యుత్తమ సౌకర్యాలతో రూపొందించబడ్డాయి.ఇవి వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఆభరణాల కొనుగోలు అనుభూతిని అందిస్తాయని వాగ్దానం చేస్తున్నాయి. వనస్థలిపురం షోరూమ్ యొక్క ప్రారంభోత్సవం 20 ఫిబ్రవరి 2026, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగింది.కొనుగోలుదారులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ రూపొందించబడిన కొత్త షోరూమ్ ఆధునిక అంతర్గత అలంకరణలు మరియు ప్రతి ఆభరణాల కోసం ప్రత్యేక విభాగాలతో కూడిన ఇంటీరియర్స్ మరియు విశాలమైన లేఅవుట్. వ్యక్తిగతీకరించిన సేవలను అంతర్జాతీయ ప్రమాణాలతో జోడించి, జోయాలుక్కాస్ హైదరాబాద్‌లోని ఆభరణాల ప్రియులకు చక్కటి ఆభరణాల కొనుగోలును పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, జోయాలుక్కాస్ ప్రారంభోత్సవ బహుమతిగా అన్ని గోల్డ్, డైమండ్, ప్లాటినం, ప్రెషస్ మరియు సిల్వర్ ఆభరణాలపై మజూరీ ఛార్జీలపై (ఎ.సా) 40% తగ్గింపును ప్రకటించింది. ఈ పరిమిత కాల ఆఫర్ మార్చి 8 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది, కాబట్టి కొనుగోలుదారులు కొత్త షోరూమ్‌ను ముందుగా సందర్శించడానికి ప్లాన్ చేసుకోవాలని సూచించబడింది.

ది.జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించారు. "మా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రతి ఇంటికి అత్యుత్తమ ఆభరణాల నమూనాలను తీసుకురావడమే. గొప్ప సంప్రదాయాలు మరియు శక్తివంతమైన సంస్కృతికి ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ శివారు ప్రాంతమైన వనస్థలిపురంలో మా ఉనికిని విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ కొత్త షోరూమ్ చక్కదనం, విస్తారమైన రకాలు మరియు ఆధునిక సౌకర్యాలను అందంగా మిళితం చేసి మరపురాని అనుభూతిని అందిస్తాయి. మా ప్రారంభ వేడుకల్లో పాల్గొనడానికి, మా సేకరణలను అన్వేషించడానికి మరియు ప్రపంచంలోనే అభిమాన ఆభరణాల దుకాణంతో కొనుగోలు చేసే ప్రత్యేక ఆనందాన్ని కనుగొనడానికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. ఉత్తేజకరమైన ఆఫర్లు మీ కోసం వేచి ఉన్నాయి, మా విలువైన వినియోగదారులతో ఈ మైలురాయిని జరుపుకోవడానికి మేము ఎదురుచూస్తున్నాము." అని అన్నారు".అందమైన ఆభరణాల సేకరణలను అన్వేషించడానికి మరియు ఒక ప్రత్యేకమైన షాపింగ్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరు కొత్త జోయాలుక్కాస్ షోరూమ్‌లను సందర్శించవచ్చు.




# గ్రామపంచాయతీలకు ఫర్నిచర్ అందజేత

కామారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20

కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో సామాజిక దృక్పథంతో పలు గ్రామపంచాయతీ కార్యాలయాలకు ఫర్నిచర్ అందజేయాలన్న దృక్పథంతో ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి విశిష్ట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కాగా గ్రామ పంచాయతీలు ప్రజలకు అందించే సేవలు మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు తగిన వసతులు అవసరమని భావించిన సుభాష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది కార్యాలయాల్లో సౌకర్యవంతంగా పనిచేయ డానికి అవసరమైన టేబుళ్లు, కుర్చీలు వంటి సామగ్రిని ఆయా గ్రామాల సర్పంచులు పాలకవర్గాలకు అందజేశారు . ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సంవత్సరంలో కేవలం ఒక నెల రోజులు కేటాయించి అభివృద్ధికై పాటుపడండి అని పిలుపునిచ్చాడు. ప్రభుత్వాలను నిద్రలేపే విధంగా పని చేద్దామని ఎవరూ చేయని సాహసాన్ని మనం చేసిన రోజే విజయం మన దరికి వస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో గురువారం మొదటి విడతగా సుమారు 50 నుండి 60 గ్రామ పంచాయతీలకు ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు,పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయాల రూపురేఖలు మారి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. గ్రామీణాభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటుకుంటూ, ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సుభాష్ రెడ్డి ని స్థానిక ప్రజలు, నాయకులు అభినందించారు.వారు మాట్లాడుతూ ఇకపై కూడా కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యంవంటిమౌలిక వసతులకు గాను ఎల్లవేళలా తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఆయన తెలియజేశారు అంతేకాకుండా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధి కొరకై ప్రజా పిలుపు మేరకు రాజకీయ అరంగేట్రం కూడా సిద్ధమవు తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే ఎంపీ స్థానాలకు కూడా తాను పోటీ చేయనున్నట్లు చెప్పకనే చెప్పారు కార్యక్రమంలో గాయకులు మిట్టపల్లి సురేందర్, కాచాపూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ కిష్టా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి**

**ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి నియామక ప్రతాలను అందజేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఫిబ్రవరి-20

విధుల పట్ల నిబద్ధతతో ఉంటూ, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నియమాక ప్రతాలను అందజేశారు. ముందుగా జిల్లా రెవెన్యూ శాఖలో విధులను నిర్వహిస్తున్న 15 మంది నాలుగో తరగతి, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించిన సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.




**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది విషయ పరిజ్ఞానాన్ని, విధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, డ్రాఫ్టింగ్, కంప్యూటర్ వినియోగంపై పట్టు సాధించాలని సూచించారు. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరుచుకొని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజా సేవలో ముందుండాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా అభినందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. "కష్టానికి తగిన ప్రతిఫలం లభించినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది" అన్నారు. ఒకేసారి 15 మందికి పదోన్నతులు లభించడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది.



ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కలెక్టరేట్ యూనిట్ సభ్యులు మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

CINEMA

QUICK TODAY
quicktodaynews.com



## ముంబైలో ఉండి.. చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా

### కపుల్ ఫ్రెండ్లీ మరో గీతాంజలి అంటూ ప్రభాస్ కితాబు

నటుడు ప్రభాస్ ఫుడ్ లవర్...ఆయన వెరైటీ ఫుడ్ ఇష్టపడతారు. అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. విÖకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి విÖరు మాములు వాళ్లు కాదండీ' అంటూ చేసిన కామెంట్స్‌ను ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని అగ్రనటుడు ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బ▦ ◌ందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు. నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని అంటూ 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నానన్నారు. పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను అన్నారు.విÖ ద▦ష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు.




## 22న ఉస్తాద్ నుంచి మరో సాంగ్ విడుదల

గబ్బర్‌సింగ' తర్వాత పవన్ కల్యాణ్ ` డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ'. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బ▦ ◌ందం ప్రమోషన్స్‌లో జోష్ పెంచింది. ఇప్పటికే ఓ పాటను రిలీజ్ చేయగా.. తాజాగా 'ఆరా ఆఫ్ ఉస్తాద' సాంగ్ ప్రోమోను పంచుకుంది. పూర్తిపాటను ఈ నెల 22న విడుదల చేయనుంది. విజువల్స్, మ్యూజిక్‌ని బట్టి ఈ సాంగ్ పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.






## డాటర్ ఆఫ్ ప్రసాదరావు ట్రైలర్ విడుదల

రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. 'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఆసక్తికర థ్రిల్లర్ మూవీ ఇది. క▦ష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమ్రింగ్ చేయనున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు.



## యశ్ టాక్సిక్ టీజర్ విడుదల

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక'. 'ఫెయిరీటేల్ ఫర్ గ్రోనఅప్స' అనేది ఉప శీర్షిక. ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజెబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా, మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. విరోధం పెట్టుకొని బతకలేవు.. పట్టుదల వదిలేయ్ అనే డైలాగులతో మోస్ట్ వైలెంట్‌గా రాయాపాత్రలో యశ్ కనిపించారు.



## 27న వస్తోన్న సన్ ఆఫ్

సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'సన్ ఆఫ'. బత్తుల సతీష్ దర్శకత్వం వహించారు. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో గురువారం 'ఊసులాడే..' అనే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రచించిన ఈ గీతానికి రిషి ఎం సంగీతాన్నందించారు. ఆదిత్య, సవిÖర భరద్వాజ్ ఆలపించారు. ప్రేమ బంధంలోని మధురానుభూతులకు అద్దం పట్టే గీతమిదని దర్శకుడు తెలిపారు. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే ఈ కథలో చక్కటి సందేశం ఉంటుందని హీరో పేర్కొన్నారు. విÖరారాజ్, వినోద్‌కుమార్, వాసు ఇంటూరి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: రిషి ఎం, రచన`దర్శకత్వం: బత్తుల సతీష్.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com